కర్నూలు | నంద్యాల
వార్త
8 ఏప్రిల్ , 2025 మంగళవారం పేజీలు 4

## పిజిఆర్ఎస్ దరఖాస్తులపై శ్రద్ధ చూపండి జిల్లా కలెక్టర్



కర్నూలు, ఏప్రిల్ 07, ప్రభాత వార్త :
పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరి యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రీఓపెన్ కేసులు 104 ఉన్నాయని, వీటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పదేపదే అర్జీదారులు సమస్యల పరిష్కారం కోసం తిరగకుండా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యలు ఉంటే, ఆ విషయాన్ని స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియచేయాలని సూచించారు. సిఎంఓ గ్రీవెన్స్ లను ఆయా శాఖల జిల్లా అధికారులు సీరియస్ గా తీసుకుని పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిష్కారం అయిన అర్జీలను సక్రమంగా పరిష్కరించారా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సర్వేప్రక్రియను వెంటనే పూర్తి చేయండి

**– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త ప్రతినిధి**

గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ఫ్రం హోం, హోంమిస్సింగ్ ఎంప్లాయిస్, సిటిజన్స్, తదితర చేపట్టిన సర్వేల ప్రకియను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలు, మున్సిపల్‌కమీషనర్లను జిల్లా కలెక్టరు జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కారవేదికలో భాగంగా సర్వేప్రక్రియపై కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన డేటా సర్వేలపై పాలసీ విధానాన్ని రూపొందించాల్సి ఉంటుందన్నారు. పెండింగ్‌లో ఉన్న సర్వేను వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలు, మున్సిపల కమీషనర్లను ఆదేశించారు. బేతంచెర్లలో 10వేలు, నంద్యాల అర్బన్‌లో 11,960, డోన్‌లో 7,553, కొలిమిగుండ్లలో 6,981, కోవెలకుంట్లలో 5,684, ఆళ్లగడ్డ, జూపాడుబంగ్లా, నందికొట్కూరు, అవుకు, పాణ్యం, శిరువెళ్ల, బనగానపల్లె, తదితర మండలాల్లో 4వేలకు మించి వర్క్ఫ్రం హోం ఎంప్లాయిస్ సర్వే పెండింగ్‌లో ఉందని, పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. జిల్లాలో ఎంప్లాయిస్, సిటిజన్స్‌కు సంబంధించి 2,832 మంది పెండింగ్‌లో ఉన్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న డేటాను వెంటనే పూర్తి చేసేందుకు డిఎల్‌డిఓలు చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింటుకలెక్టరు రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిలా అధికారులు పాల్గొనా న్నరు.



## సిఎంఓ దరఖాస్తులను వెంటనే పరిష్కరించండి

**– పిజిఆర్ఎస్‌కు 220 దరఖాస్తులు**

**నంద్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయం ఉంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టరుతో పాటు ఇంచార్జి జాయింటు కలెక్టర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సిఎంఓ కార్యాలయం నుంచి వచ్చి పరిష్కరించిన దరఖాస్తుల ఎండార్స్‌మెంట్ సంబంధిత పిర్యాదుదారులకు వెళ్లడం లేదని, దీంతో సంబంధిత ఫిర్యాదుదారులు అసంతృప్తి స్థాయిలో ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఈ మేరకు సంబంధిత ఎండార్స్‌మెంట్ అర్జీదారులకు చేరే విధంగా ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



అదే రీతిలో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులను వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదుదారుల అభిప్రాయాలను సేకరించడం తో పాటు సెల్ఫీ ఫోటో, వీడియో క్లిప్పింగ్‌లను సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టరు ఆదేశించారు. జిల్లాలో రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 40పెండింగ్‌లో ఉండగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రీ ఓపెన్ అయిన టాప్ 10 అధికారుల జాబితా సిఎంఓ కార్యాలయం నుంచి వచ్చిందని, ఈ మేరకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. పాములపాడు, మిడుతూరు, పగిడ్యాల, దొర్నిపాడు, ఆళ్లగడ్డ మండలాల్లో ప్రజాభిప్రాయసేకరణ తక్కువ శాతంలో నమోదైందని, సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అభిప్రాయాలను సేకరిస్తే సమస్యలు అర్థమవుతాయని కలెక్టరు తెలిపారు. గ్రామ, పట్టణ ప్రాంతాల్లో చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయని పంచాయతీ కార్యదర్శులు, ఇఓపిఆర్‌డిలు ప్రత్యేక శ్రద్ధతీసుకుని పారిశుద్ధ్య చర్యలను ముమ్మరంగా చేపట్టాలన్నారు, రోడ్ల ప్రక్కన ఉండే చెత్తకుప్పలను కాలిస్తే సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిజిఆర్ఎస్‌లో అందిన సమస్యలకు సంబంధించి నందికొట్కూరుకు చెందిన చిన్న నారాయణ సర్వేనెంబరు మార్పు, నంద్యాల టెక్కెకు చెందిన సురేష్ ఇద్దకు కుమారులు వినికిడి సమస్యతో ఇబ్బంది పడుతున్నందున శస్త్రచికిత్స అవసరమని వైద్యులు తెలుపగా ఆర్థికస్థోమత లేని కారణంగా శస్త్రచికిత్స చేయించి, చెవిటి మిషన్ ఇప్పించి పెన్షన్ మంజూరు చేయించాలని కలెక్టరుకు దరఖాస్తు సమర్పించారు. అందిన 220 అర్జీలకు సకాలంలో పరిషా ్కరం చూపాలని అధికారులకు ఎండార్స్ చేస్తూ జిల్లా కలెక్టరు ఆదేశాలు జారీచేశారు.

## చట్టపరంగా న్యాయం

**: పిజిఆర్ఎస్ లో ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 120 ఫిర్యాదులు.**

**కర్నూలు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :**

కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 120 ఫిర్యాదులు వచ్చాయి. ఆ ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శ్రీనివాస నాయక్ , ఇబ్రహీం పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి..
## సేవలు మరువలేనివి

**– మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి**

**కరూ ్నలు హాస్పిటల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్తః**

గత 25 సంవత ్సరాల నుండి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి చేస ్తున్న సేవలు వెలకట్టలేనివని మం త్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాలు పేర్కొన్నారు. ఈసందర ్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి కర్నూలు కర్నూలు తరుపున స్వచ్ఛంగా నల్లమల దట్టమైన అడవుల్లో పెచ్చరువు, భీముని కొలను కైలాశద్వారం, శ్రీశైలం ప్రాంతంగా ప్రాంతాలలో నడకబాటలో ప్రయాణిస్తున్న భక్తులకు (శివరాత్రి, ఉగాది) వారికి వైద్యసహాయం అందించడానికి మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్యదినోత్స వం సందర్భంగా ఎంపీ, మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అరుణ ఐఆర్‌సిఎస్ ఎంసి మెంబర్, ఐఆర్‌సిఎస్ ఎంసి మెంబర్ జి రామనాధ్ శర్మ, ఐఆర్‌సిఎస్ మెంబర్‌లకు ప్రశంస పత్రాలు అందజేశారు.



## అధికారులు బాధ్యతగా పనిచేయాలి

**– రాష్ట్ర మంత్రి టీజీ భరత్**



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్తః**

కర్నూలు నగరంలోని విధులు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ మున్సిపల్ అధికారులను అదేశించారు. నగరంలోని ప్రభుత్వ అతిథిగృహంలో ఆయన మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా తాగునీటి సమస్య, దోమలు, కుక్కల బెడదపై చర్చించారు. నగర ప్రజలకు సమయానికి తాగునీరు అందించాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు. నగరంలోని ఏ ఒక్కరు నీరు అందడం లేదని ఫిర్యాదు చేయకుండా ఉండేలా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రతి వీధిలో మురుగుకాల్వలు శుభ్రంగా ఉండాలని చెత్తను ఎప్పటికప్పుడు సేకరించాలన్నారు.వీధి కుక్కల సమస్యను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. తన ఫ్యాక్టరీ నుండి ఉచితంగా హైపోద్రావణం అందజేస్తున్నానని దీని పూర్తిస్థాయిలో వినియోగించి దోమల సమస్యను పరిష్కరించాలని అదేశించారు. ఇక భూమి పూజ చేసిన పనులన్ని వెంటనే పూర్తిచేయాలన్నారు. నగరంలో ఉన్న 107 టాయిలెట్ల నిర్వహణ పక్కాగా జరగాలన్నారు. ఈకార్యక్రమంలో కమిషనర్ రవీ ంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్7, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సోమవారం స్థలాని ్న పరిశీలించారు. అలాగే అన్న క్యాంటీన్ ఏర్పాటుకు త్వరితగతిన ప్రణాళికలు రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పేదలకు కడుపు నిండ అన్నం పెట్టాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసే క్రమంలో బనగానపల్లె నియోజకవర్గంలో కూడా అన్న క్యాంటీన్లను త్వరలోనే ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు.

## కారు దగ్ధం..

**మిడుతూరు ఏప్రిల్ 7 ప్రభాత వార్త:**



మండల కేంద్రమైన మిడుతూరు నుండి నందికొట్కూరు రహదారిలోని సమ్మర్ స్టోరేజ్ సమీపంలో షార్ట్ సర్క్యూట్తో కారు అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైంది. బైరాపురం గ్రామానికి చెందిన అమానుల్లా ఖాన్ తో పాటు మరో ఇద్దరు కారులో నందికొట్కూరు నుండి బైరాపురం గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కారులో షార్ట్ సర్క్యూట్ జరిగి కారులో మంటలు వ్యాపించినప్పుడు అందులో ఉన్న వ్యక్తులు ప్రాణాలతో బయటపడ్డారు.

## కాటసాని హౌస్ అరెస్టు..!

**– కాటసాని ఇంటి వద్ద కొంత ఉద్రిక్తత వాతావరణం**

**కల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్తః**

పాణ్యం మాజీ ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా వైఎస్ా ర్‌సీపీ అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్లితే కల్లూరు మండలం కొంగనపాడు గ్రామంలో శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని రథోత ్సవానికి వెళ్తున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డిని మధ్యాహ్నం 3 గంటల తరువాత ఫోర్త్ టౌన్ మధుసూధన్ గౌడ్, ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి తమ సిబ్బందితో కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటికి వచ్చి కాటసాని కొంగనపాడు గ్రామానికి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కారణం ఏమిటని అడిగితే కొంగనపాడు గ్రామంలో ఇరుపార్టీల విబేధాల వల్ల అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉందని మాకు సమాచారం అందిందని కావునా గ్రామంలో శాంతిభద్రతలను కాపాడే నిమిత్తం కొంగనపాడు గ్రామం వెళ్లకుండా హౌస్ అరెస్టు చేస్తున్నామని నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇదేవిషయం కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత కొన్నిసంవత ్సరాలుగా ప్రతి సంవత ్సరం శ్రీరామనవమి రథోత ్సవంలో తాము పాల్గొంటామని ఎప్పుడు ఎటువంటి ఘర్షణ జరగని విధంగా పండుగ వాతావరణం జరుగుతుందని ఈ కూటమి ప్రభుత ్వంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవు తుందని ఈసారి రథోత్సవానికి వెళ్లకుండా అడ్డుకున్నారని గతంలో ఏ ప్రభుత్వం ఉన్న కూడ ఇరుపార్టీలు రథోత ్సవంలో పాల్గొనేవారమని ఈసారి కక్షసాధింపు చర్యలో భాగంగా పోలీసులు అనవసరంగా అడ్డుకుంటు న్నారు. పార్టీవర్గాలు ఆరోపిస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉన్నాయని ప్రభుత్వ యంత్రాంగాని ్న రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించారు.



## త్వరలో రూ.3000కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు

- **సి కేటగిరి క్రింద రూ.1000కోట్లతో రోడ్ల అభివృద్ధి**
- **రూ.12.50కోట్లతో ప్యాపిలి-యాగంటి-బనగానపల్లె రహదారి నిర్మాణానికి భూమిపూజ**
- **రాష్ట్ర రోడ్లుభవనాలు, పెట్టుబడులు, మౌలికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డి**

**నంద్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రోడ్ల నిర్మాణానికి పెద్దపీట వేసిందని రాష్ట్ర రోడ్లుభవనాలు, పెట్టుబడులు, మౌలికసదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్దనరెడ్డి అన్నారు. ఆయన సోమవారం రూ.12.50కోట్లతో ప్యాపిలి-యాగంటి-బనగానపల్లె వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం బిసి.జనార్దనరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ వృద్ధిరేటులో దేశంలో రెండవ స్థానంలో ఉండటం గర్వకారణమన్నారు. త్వరలో రూ.3వేలకోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామన్నారు. సి కేటగిరి క్రింద రూ.1000కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత గత వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రోడ్లుభవనాల శాఖను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. పరిశ్రమలు ప్రక్క రాష్ట్రాలకు తరలివెళ్లాయన్నారు. రాష్ట్రముఖ్యమం త్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో జాతీయరహదారులు, రాష్ట్రరహదారులు, మండల స్థాయి నుంచి నియోజకవర ్గం వరకు, రహదారులను అనుసంధానం చేసేలా రోడ్లనిర్మాణం చేపడుతున్నామన్నారు. సింగల్‌లైనుగా ఉన్న ప్యాపలి-యాగంటి-బనగానపల్లె రోడ్డును నాలుగు వరుసల రోడ్డుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయమని అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ప్రమాదకరమలువులు ఉన్నచోట రూ.4.5కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామన్నారు. గత వైకాపా ప్రభుత్వం మొద్దు నిద్రపోయి గ్రామాలను గాలికి వదిలేసి పంచాయతీరాజ్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందని విమర్శించారు. కేవలం బటన్ నొక్కుడు కార్యక్రమాలు చేసి నాసిరకం మద్యంతో ప్రజలను జీవితాలను నాశనం చేయడమే కాక మద్యం మీద వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి ప్రజలమీద భారం మోపిన దద్దమ్మ ప్రభుత్వమని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక నాణ్యమైన మద్యంతో పాటు, ప్రజలకు ఉచితంగా ఇసుకను అందిస్తుందన్నారు. రవాణా చార్జీలు చెల్లించి ఇసుకను ఉచితంగా పొందవచ్చునన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ రూ.1000 పెంచి రూ.4,000 అందిస్తున్నామన్నారు. మేనెలలో తల్లికివందనం, అన్నదాతసుఖీభవ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నామన్నారు. ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరంను పూర్తి చేసి రాయలసీమను సస్యశ్యామలం చేస్తున్నామన్నారు. ఇప్పటికే 22వేల కిలోమీటర్లు గుంతలు లేని రహదారుల నిరా ్మణం చేపట్టామన్నారు. త్వరలోనే గుంతలు పూడ్చటానికి వీలులేని పాడైపోయిన రోడ్లను సి కేటగిరి క్రింద రూ.1000కోట్లతో అభివృది చేయనున్నామన్నారు. రాష్ట్రంలో మిగిలిన రహదారుల అభివృద్ధికి రూ. 3వేల కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆమోదంతో త్వరలో వాటిని అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.



## టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రిన్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్తః**

మార్చి 20 నుండి 23 వరకు అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ టెన్నిస్ క్రీడలలో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించిన ఇండియన్ డెఫ్ టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రీన్‌ను జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అభినందించారు. జాతీయ టెన్నిస్ మహిళల సింగిల్ మిక్స్డ్ డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించిన టెన్నిస్ క్రీడాకారిణి షేక్ జఫ్రిన్‌ను సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో కలెక్టర్ జాయింట్ కలెక్టర్లు అభినందించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ షేక్ జఫ్రిన్ మార్చి 20 నుండి 23 వరకు అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో పాల్గొని మహిళల సింగిల్స్ విభాగాల్లో బంగారు పతకం సాధించారని అదేవిధంగా నంద్యాలకు చెందిన సాయిచందన్‌తో కలిసి మిక్స్డ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించడం అభినందించదగ్గ విషయం అన్నారు. 2025 నవంబర్‌లో జపానల్‌లో జరగనున్న బధిరుల ఒలంపిక్స్‌లో పాల్గొనడానికి ఆమె అర్హత సాధించారని భవిష్యత్తులో మరింత ప్రతిభ చూపి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జేసి బి నవ్య, డిఆర్వో సి వెంకటనారాయణమ్మ, డిసిఓ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి.

**: పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.**

**: ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఆదోని ఏప్రిల్ 07 ప్రభాతవార్త :**

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. : 1. కౌతాళం మండలం కామవరం గ్రామానికి చెందిన శివలింగప్ప సంబంధించి వృద్యాప పెన్షన్, మరియు ఇంటి పట్టా మంజూరు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. 2. ఆదోని మండలం దానాపురం గ్రామం బీసీ కాలనీలో ఎక్కువగా మంచి నీటి కొళాయి ఉండగా తాగునీరు వదిలిన సమయంలో అందరికి సరిపడ నీరు అందడం లేదని, వాటిలో కొన్నిటికి డ్రాఫ్ట్ వాల్స్ ఏర్పాటు చేయడం ద్వారా త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని గ్రామస్తులైన ఉమాదేవి, కాసింబి, శివమ్మ, తులసి అర్జీ సమర్పించుకున్నారు. 3. కౌతాళం మండలం వల్లూరు గ్రామానికి చెందిన ఆనంద్ సంబంధించి దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. 4. ఆదోని పట్టణానికి చెందిన సూర్య పోగు మోజెస్ సంబంధించి సర్వేనెంబర్ 159 నందు 8.06 ఎకరాల భూమి వారసత్వంగా సంక్రమించినది సదరు భూమి హద్దులు సరిగా లేనందున సర్వే చేసి హద్దులు చూపవలసినదిగా అని అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వాయర్స్ శ్రీనివాసరాజు, వేణు సూర్య, డిఎల్పిఓ నూర్జహాన్, ఆర్డబ్ల్యూఎస్ ఈ.ఈ పద్మజ, ఆర్టీసీ డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి, ఉప తహశీల్దారు గుండాల నాయక్, వలి భాష తదితరులు పాల్గొన్నారు.



## రాములోరి కళ్యాణంలో అపచారం చేసినందుకు క్షమించండి

**– ఎంఎల్ఏ విరూపాక్షి**

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**



శ్రీరామనవమి సందర్భంగా చిప్పగిరిలో సీతారాముల కళ్యాణంలో తాను ఒక భక్తుడిగా పాల్గొన్నానని ఆలూరు ఎంఎల్ఏ విరూపాక్షి అన్నారు.ఘటనపై సోమవారం వివరణ ఇస్తూ కళ్యాణం జరుగుతున్న సమయంలో సీతమ్మవారికి వేద బ్రాహ్మణుడు తనతో తాళిని మెడలో వేయించారన్నారు. తనకు తెలియకుండ జరిగిన ఈ తప్పునకు హిందూసంఘాలు క్షమించాలని కోరారు. ఇది తెలిసి చేసిన తప్పుకాదని బ్రాహ్మణుడు అంత మందిలో వేయండి అని చెప్పడంతో మెడలో వేశానన్నారు. దీనిని కొందరు రాజకీయంగా వాడుకుంటున్నారన్నారు. తాను ఒక హిందువుగా హిందూ సంప్రదాయాన్ని అపచారం చేసినందుకు తనను మనస్ఫూర్తిగా క్షమించాలని కోరారు.

# రైతు సంబరాలను ప్రారంభించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

- పసుపలలో హోరాహోరీగా బండలాగుడు పోటీలు
- బండలాగుడు పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన బీసీ రాజారెడ్డి
- బీసీ రాజారెడ్డి పై పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు



**బనగానపల్లెరూరల్, ఏప్రిల్7, ప్రభాతవార్త:** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామంలో ఏర్పాటుచేసిన రైతు సంబరాలను అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు పసుపల గ్రామంలో ఈనెల 6వ తేది నుండి 10వ తేది వరకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే సోమవారం గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంబరాల్లో భాగంగా రాష్ట్ర, అంతరాష్ట్రస్థాయి వృషభరాజములు బలప్రదర్శన పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ప్రారంభించడానికి మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ముఖ్య అథిగా హాజరయ్యారు. ముందుగా గ్రామానికి చేరుకున్న బీసీ రాజారెడ్డికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. అలాగే దారిపొడవునా బీసీ రాజారెడ్డి పై పూలవర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బీసీ రాజారెడ్డి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామంలో రైతులతోపాటు గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా రైతు సంబరాలు ఏర్పాటు చేయడం ఆనందదాయకమన్నారు. ఆయా గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఒకప్పుడు పండుగ వచ్చిందంటే పల్లెల్లో మంచి ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేదేన్నారు. ప్రస్తుతం పసుపలలో అలాంటి వాతావరణమే కనిపిస్తుందన్నారు. గ్రామంలో బండలాగుడు పోటీలతోపాటు ట్రాక్టర్ రివర్స పందెం, గుండు పందెం, కబడ్డీ పోటీలు, లేడీస్ కుర్చీలాట, మహిళలకు తాడాట తదితర పోటీలను ఏర్పాటుచేసి ఉత్సవాల్లో గ్రామస్తుందరిని భాగస్వాములయ్యేలా చేసిన రైతు సంఘం, టీడీపీ నాయకులను, కార్యకర్తలను బీసీ రాజారెడ్డి అభినందించారు. గ్రామంలో రైతు సంబరాలు ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. తదనంతరం గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో, శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో బీసీ రాజారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండలాగుడు పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వృషభరాజములకు ప్రథమ బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు, నాల్గవ బహుమతి రూ.20వేలు, ఐదవ బహుమతి రూ.10వేలు, ఆరవ బహుమతి రూ.5వేలు చొప్పున అందజేయనున్నట్లు రైతు సంఘం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొండు భూషన్న, షేక్షావలి, బాల నాయుడు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రామకృష్ణ, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, పాతపాడు సంగు శంకేశ్వరరెడ్డి, మీరాపురం బత్తుల నారాయణరెడ్డి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు శవ రాజకీయాలు మానుకోవాలి



**ఆలూరు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** వైసిపి నాయకులు శవ రాజకీయాలు మానుకోవాలని జనసేనా పార్టీ ఐటి కో-ఆర్డీనేటర్ రంజిత్‌కుమార్ సూచించారు. సోమవారం స్తానిక అర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతు తెర్నకల్ గ్రామంలో కరెంట్‌షాక్‌తో ప్రమాదవశాత్తు ప్రతాప్ అనే వ్యక్తి మరణిస్తే కూటమి ప్రభుత్వంపై నిందలు మోపడం సరికాదన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ఆలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ వెంకప్ప గొప్ప మనసుతో సొంతంగా రూ.1.50లక్షలు ఆర్థిక సహాయం అంధించారన్నారు. వైసిపి నాయకులు దొంగచాటున సంపాధించిన డబ్బులతో రాజకీయాలు చేస్తున్నారన్నారు. తమ నాయకుడు వెంకప్ప ఉద్యోగం చేస్తు సంపాధించిన డబ్బులతో నిభద్దత కలిగిన రాజకీయనాకుడుగా ప్రజా సేవ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి చౌకబారు విమర్శలు మానుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు చత్రపతి, మున్నా,కన్నా,యశోద,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జేమ్‌కేర్ కామినేని హాస్పిటల్‌లో వరల్డ్ హెల్త్ డే కార్యక్రమం



**కరూ ్నలు హాస్పిటల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** జేమ్ కేర్ కామినేని హాస్పిటల్‌లో వరల్డ్ హెల్త్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందరర్బంగా జేమ్ కేర్ కామినేని హాస్పిటల్ ఎండి అండ్ సిఈఓ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బీపీ, షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవాలని అలాగే జింక్ ఫుడ్స్ జోలికి వెళ్లకుండా మంచి ఆహారం తీసుకోవాలని అవసరమైనంత సమయం నిద్రపోవాలని సూచించారు. వ్యాయామం తప్పనిసరిగా చేయాలని, ఇటువంటి సూత్రాలు పాటిస్తే అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చన్నారు. 1948లో ప్రపంచ ఆరోగ్య సంస్థ వరల్డ్ హెల్త్ డే జరుపుకుంటున్నామని రోగులకు ఆరోగ్యసమస్యలపై అవగాహన కల్పించడం కోసం ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. పేషెంట్స్ పక్షవాతం లక్షణాలు కనిపిస్తే నాలుగు గంటల లోపల సమీప ఆసుపత్రికి తీసుకెళ్లి అవసరమైన ఇంజక్షన్ వేయిస్తే పక్షవాతం నుంచి పూర్తిగా కోలుకోవడానికి అవకాశం ఉంటుందని దానినే గోల్డెన్ అవర్స్ అంటారని డా.నిశాంత్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ శృతి మాట్లాడుతూ వరల్డ్ హెల్త్ అర్గనైజేషన్ ఈసంవత ్సరం తల్లి బిడ్డ క్షేమం (మెటర్నల్ హెల్త్) గురించి తీసుకున్నారు. తల్లి బిడ్డల క్షేమం గురించి ఆమె మాట్లాడుతూ సమయానికి సరైన ఆహారం తీసుకోవాలి, రెగ్యులర్ చెకప్, యోగా చేయాలన్నారు. ఈకార్యక్రమాన్ని ప్రతి గర్భిణి ఉపయోగించుకోవాలని డాక్టర్ శృతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ అథారిటి సర్వీసెస్ సెక్రటరీ అండ్ సీనియర్ సివిల్ జడ్జీ లీలా వెంకట శేషాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్య క్రమాన్ని అడిషనల్ డిస్ట్రిక్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ నిర్వహించారు. కార్యక్రమంలో జేమ్ కేర్ డాక్టర్లు రవిబాబు, డాక్టర్ బాలమురళి, డాక్టర్ రామమోహన్, రాఘవేంద్ర, సిఓఓ డాక్టర్ గణేష్, నదీమ్, జనరల్ మేనేజర్ డా.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో పొట్టేళ్లపందెంలో ప్రథమస్థానంలో నిలిచిన చెరుకుచెర్ల పొట్టేలు



**పగిడ్యాల, ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** శ్రీరామనవమి పండుగ సంరద్భంగా మండల కేంద్రమైన పగిడ్యాలలో సోమవారం పొట్టేళ్ల పందెంను కార్యనిర్వాహకులు బొబ్బిటి నాగేశ్వరెడ్డి, శివరామిరెడ్డి, వి.వాసురెడ్డి వెంకట్రామిరెడ్డిలు ప్రారంభించారు. ఈపోటీలలో ప్రథమస్థానంలో చెరుకుచర్లకు చెందిన ఓబయ్య పొట్టేలు ప్రథమస్థానాన్ని కైవసం చేసుకుంది. రెండ వస్థానంలో దామగట్లకు చెందిన మోహినుద్ధీన్ పొట్టేలు నిలిచింది. మూడవ స్థానంలో పగిడ్యాల శివకు చెందిన పొట్టేలు నిలిచింది.మొదటి బహుమతి రూ. 8,000లు (దాత : ఎల్‌ఐసి స్వాములు ) రెండవ బహుమతి రూ.6,000లు (దాత : కీ.శే.కోరల్ల శేషన్న జ్ఞాపకార్థం వారి కుమారుడు కోరల్ల సుధాకర్‌గౌడు) మూడవ బహుమతి రూ. 4,000లు (దాత : కీ.శే.కోర్ల శేషన్న జ్ఞాపకార్థ వారి కుమారుడు కోరల్ల సుధాకర్‌గౌడు ) కార్యనిర్వాహకులు దాతల చేతులమీదుగా విజేతలైన పొట్టేళ్ల యజమానులకు అందజేశారు.

## హృదయంలో అంధకారం తొలగి వెలుగు రావాలి

- సువిశేష సారాంశం విశ్వాసానికి నాంది
- కర్నూలు కథోలిక పీఠాధిపతులు గోరంట్ల జ్వాన్నేసులు

**ఆదోనిలీగల్, ఏప్రిల్07, ప్రభాతవార్త;** ప్రతి మనిషి హృదయంలో అంధకారం తొలగి వెలుగును రప్పించుకోవాల్సిన అవసరం ఉందని అంతర్జాతీయ సువార్త ప్రసంగీకులు, కర్నూలు కతోలిక పీఠాధిపతులు డాక్టర్ ఘన గోరంట్ల జ్వాన్నేసు అన్నారు. పట్టణంలోని మండిగిరి బాలయేసు చర్చిలో రెవరెండ్ ఫాదర్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో తపస్సుకాలసువార్త సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడారు. క్రీస్తుప్రభు ఈ లోకంలో 33 సంవత్సరాలు జీవించాక చనిపోవడం జరిగిందన్నారు. ఆ తర్వాత క్రీస్తు బోధనలను, తమ శిష్యులకు బోధించాలని సూచించారు. పవిత్రాత్మ ప్రేరణ, శక్తితో సువార్తను శిష్యులకు అందించారన్నారు. క్రీస్తు సువార్తను మొదట మార్కు రాశాడన్నారు. క్రీస్తు శ్రమలు మరణంను నెమరువేసుకుంటేనే విశ్వాసం గట్టి పడుతుందన్నారు. దైవమార్గం ద్వారానే మానవ మనుగడ సాధ్యమన్నారు. కల్మషం లేని హృదయం కలిగి ఉండాలన్నారు. దేవునికి మార్గం ఒక కీలక ఆయుధమన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు సురేష్, చిన్నప్ప, రవిచంద్రపాల్, కన్యస్త్రీలు, యువతీ, యువకులు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ముస్లింలకు అన్యాయం చేస్తే సహించేది లేదు




**ప్యాపిలి ఏప్రిల్ 7ప్రభాతవార్త:** ముస్లింలకు అన్యాయం చేస్తే సహించేది లేదని సిపిఐ మండల కార్యదర్శి పి.వెంకటేష్ హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా సోమవారం బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవరణ పేరుతో ముస్లింలను మోసం చేస్తున్నారని విమర్శించారు. బిల్లును ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముస్లింలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు, రామచంద్ర, ముస్లిం నాయకులు మస్తాన్ ఖాన్, చాంద్ బాష, అమీర్ బాష తదితరులు పాల్గొన్నారు...

## తహశీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నందు మండల రెవిన్యూ సర్వేయర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆళ్లగడ్డ మండల తహశీల్దార్ జ్యోతిరత్న కుమారి ప్రారంభించారు. అనంతరం తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి మాట్లాడుతూ వేసవి సందర ్భంగా గ్రామాల నుండి రెవిన్యూ కార్యాలయానికి తమ సమస్యలు అర్జీలు ఇవ్వడానికి వచ్చే రైతులు ప్రజలకు దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేసవిలో ప్రజల దాహం తీర్చడం పుణ్యకార్యమని వారు తెలిపారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సీట్ల సంఖ్య పెంచాలి



**కర్నూలు విద్య, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా నిత్యం వలసలకు నిలయంగా ఉంది అని అందులో ప్రధానంగా విద్యార్థినిలు కూడ వాళ్ళ తల్లిదండ్రులతో వలసలకు వెళ్లే పరిస్థితి నెలకొంది. విద్యార్థినిలు వలసలకు వెళ్లకుండా నివారించడానికి కెజిబివిలలో సీట్ల సంఖ్య పెంచాలని సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ నవ్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షులు అబ్దుల్లా, జిల్లా కమిటీ సభ్యులు అబుబకర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో కెజిబివిలలో చదవాలని చాల మంది విద్యార్థినిలకు ఉందని అందులో భాగంగానే 40 సీట్లు ఉంటే దానికి రెట్టింపు ధరఖాస్తులు వస్తున్నాయని దాంతో చాల మంది కెజిబివిలలో చదవాలనే కోరిక ఉనా ్న సీట్లు రాకపోవడంతో చదువుకు దూరం అవుతున్నారని దాంతో సీట్లు రాకపోవడంతో విద్యార్థినిలు తమ తల్లిదండ్రులతో పాటు వలసలకు వెళ్తున్నారని దాంతో విద్యార్థుల చదువులు మధ్యలోనే అగిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడంతో వచ్చే సంవత ్సరం సీట్ల సంఖ్య పెంచే ప్రయత్నం చేస్తామన్నారు. కానీ ఇప్పటికి సీట్లు పెంచలేదని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి కేజిబివిలలో సీట్ల సంఖ్య పెంచి విద్యార్థినిల చదువులకు దోహదపడాలని వారు డిమాండ్ చేశారు.

## తల్లులు గర్భిణిల సమయంలో బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి




**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** తల్లులు గర్భిణిగా ఉన్న సమయంలో బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం, టీకాలు సురక్షితమైన ప్రదేశంలో కాన్పులు కావడం, కాన్పు తరువాత తల్లిబిడ్డల ఆరోగ్యవిషయంలో ప్రతిష్టమైన ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం ద్వారా తల్లి మరియు బిడ్డల భవిష్యత్తుగా ఆశాజనకంగా, ఆరోగ్యకంగా ఉంటుందని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె చిట్టి నరసమ్మ అన్నారు. సోమవారం కర్నూలు మెడికల్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు కమ్యూనిటి మెడికల్ విభాగం అధ్వర్యంలో న్యూ లెక్చరర్ గ్యాలరీ యందు ప్రపంచ ఆరోగ్యదినోత ్సవం ఏప్రిల్ 7ను పురుస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈసందర ్భంగా కమ్యూనిటీ విభాగం నిర్వహించిన క్విజ్ యందు గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా.హరిచరణ్, డా.రేణుకాదేవి, కమ్యూనిటి విభాగం ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడి డా.సుధాకుమారి, ప్రొఫెసర్ సింధియా సుబ్రప్రద వివిధ విభాగాల అధిపతులు అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పీజీ, యూజీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాతిదూలం పోటీలు ప్రారంభం



**చాగలమర్రి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

మండలంలోని కొలుములపేట గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని రాష్ట్రస్థాయి న్యూ కేటగిరి విభాగం వృషభరాజముల బండలాగుడు పోటీలు సోమవారం హోరాహోరీగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎఎస్ఐ అబ్దుల్‌నబీ ప్రారంభించారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 9జతల వృషభరాజములు పాల్గొన్నాయి. మొదటిబహుమతి రూ.50వేలు, రెండవబహుమతి రూ.40వేలు, మూడవబహుమతి రూ.30వేలు, నాలుగవబహుమతి రూ.20వేలు, ఐదవబహుమతి రూ.10వేలు, ఆరవబహుమతి రూ. 8వేలు, ఏడవ బహుమతి రూ.7వేలు, ఎనిమిదవ బహుమతి రూ. 6వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కొలిమిగుండ్లకు రాక

**కొలిమిగుండ్ల, ఏప్రిల్7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వైఎస్సార్‌సీపీ కార్యాలయం నందు కొలిమిగుండ్ల మండల నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు పాల్గొనునున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కొలిమిగుండ్ల మండల వైసీపీ ప్రజాప్రతినిధులు, ఎంపిపి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసీపీ అనుబంధ సంఘాల కన్వీనర్లు, సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి తప్పక హాజరుకావాలని మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి పిలుపునిచ్చారు.

## ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి

**సిబెళగల్, ఏప్రిల్7, ప్రభాతవార్త:**

ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సునీత సూచించారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఆరోగ్యం గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు అరగంట వ్యాయాయం చేయాలని, పరిశుభ్రమైన నీటిని తాగాలని, శుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని, క్యాన్సర్ బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## ప్రకృతి వ్యవసాయంపై సమన్వయ సమావేశం

**రుద్రవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన రుద్రవరంలోని ఎంఎంఎస్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ కారా ్యచరణ(కెఎపి)పై ప్రకృతి వ్యవసాయ, అనుబంధశాఖలు, వెలుగు అధికారులతో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి సమన్వయసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి, ఎపిఎం, సిసిలు, వివఓ, ఎపిసిఇఎన్ఎఫ్ సిబ్బంది, ఎంటి, ఎల్1, ఎల్2, సిడిఎఫ్, ఐసిఆర్‌పి , రైతులు పాల్గొనగా ప్రకృతి వ్యవసాయంపై, పిఎండిఎస్‌పై అవగాహన కల్పించారు.

## కార్యకర్తలను వేదింపులకు గురి చేస్తే తిరిగి వడ్డీతో సహా తీర్చుకుంటాం

: రాబోవు కాలంలో జగన్‌మోహన్‌రెడ్డి 2 చూస్తారు



**కోవెలకుంట్ల,ఏప్రిల్ 7,ప్రభాతవార్త**

అదికారము ఉంది కదా అని వైసిపి కార్యకర్తలను వేదింపులకు గురి చేస్తే దానిని వడ్డీతో సహా మేము ఇచ్చాక తీర్చుకుంటామని మాజీ యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. సోమవారము స్థానిక విఅర్‌యస్‌అర్ ఫంక్షన్ హాలు నందు మండల నూతక కమిటి ఎన్నిక కార్యక్రమము నిర్వహించారు ఇందులో అద్యక్షలు బవినాగార్జునరెడ్డి మహిలా విబాగ అద ్యక్షకురాలుగా బీమిరెడ్డి రమాదేవిని ఎన్నికున్నారు. ఈసందర్భముగా మండలపార్టి అద్యక్షుతుడ నాగార్జునరెడ్డి అద్యక్షతన సమావేషము నిర్వహించారు. ఇందులో పాల్గొన్న కాటసాని రామిరెడ్డిఇపుడు మీకు అదికారము ఉందని మా వైసిపి కార్యకర్తలను వేదిస్తే అదికారము ఎవరికి శాశ్వతము కాదు తిరిగి మేము వస్తాం అపుడు ఇంతకంటే రెండు ఇంతలు తీర్చుకుంటామని చెప్పారు. ఇక్కడ ఉన్న పోలీసులు కూడా పని కట్టుకుడి కేసులు నమోదు చేస్తున్నారని ఇదే పోలీసుల రేపు తిరిగి ఇక్కడకు రప్పించి వారితోనే కేసులు నమోదు చేయిస్తామని చెప్పారు. గతంలో మేము ఇచ్చిన ఇల్ల పట్టాలను కొందరు నాయకులుపని కట్టుకుని కొక్కులైన్‌తో కూలదోస్తున్నారుఅనంతరము వారినుండి లక్షలు వసూలు చేసుకుంటున్నారన్నారు. అయితే మేము ఇచ్చిన గంటలోనే బులుదోజర్లు పెట్టి కూలదోస్తామని హెచ్చరించారు.అలాగే కోవెలకుంట్లలో పేకాటా. వ్యబిచారము విచ్చల విడిగా జరుగుతున్నాయని అరోపించారు. ఇలాగే అన్ని అబద్దాలు అడి అదికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏమాత్రము మారలేదిన అబద్దాలు అయన ఇంటి అడ్రసుగా మార్చుకున్నారని చెప్పారు. అసలు గత ఎన్నికల్లో ప్రజలు మమ్ములను ఓడించారా లేక ఈవియంలా అంటు అనుమానము వ్యక్తం చేశారు. ముఖ్యంగా మా నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిలో చాలా మార్పులు వచ్చాయని ఇకనుండి జగన్‌మోహన్‌రెడ్డి 2 చూస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో యల్‌విసుదాకరరెడ్డి భీమిరెడ్డి ప్రతాపరెడ్డి చిక్కెపల్లి ప్రసాదరెడ్డి గుంజలపాడు రామసుబ్బారెడ్డి, చిక్కెపల్లె రామకృష్ణారెడ్డి దాదురామసుబ్బారెడ్డి లింగాల ఎర్రశేషిరెడ్డి వేశేనిరెడ్డి రాంమోహన్‌రెడ్డి దిల్కుబాష, అక్బర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

## హాలిగేరిలో వైభవంగా శ్రీఆంజనేయస్వామి రథోత్సవం



**ఆస్పరి,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని హాలిగేరి గ్రామంలో వెలసిన శ్రీఆంజినేయస్వామి రథోత్సవం సోమవారం అత్యంత వైభోగంగా జరిగింది. వేదపండితులు రూపామోహన్‌శర్మ ఆలయ అర్చకులు రామాంజనేయులు, వీరేష్ ఉదయం ఆలయంలో స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన, ఆకుపూజ, పంచామృతాభిషేకం, గంగపూజ, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు చేశారు. రథం ముందు ప్రతాంగ హోమాన్ని, సాయంత్రం ఆలయ ధర్మకర్త శివమోహన్‌రెడ్డి, ఇంటి నుండి మేళాతాలాలతో కుంభోత్సవాన్ని ఊరేగింపుగా వచ్చి రథోత్సవం దగ్గర పూజలు నిర్వహించారు. అనంతరం జనసంధోమాం మధ్య శ్రీరాముని నామస్మరణతో రథాన్ని ముందుకు లాగారు. ఈ కార్యక్రమంలో చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నింగమ్మచ, ఎంపిటిసి రహంతుల్లా, వైసిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేంద్రరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి, వైసిపి నాయుడు, మాజీ సర్పంచ్ యువరాజ్, వెంకటరెడ్డి, వీరారెడ్డి, ఓంకార్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపిటిసీలు రామాంజనేయులు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకు.. చలివేంద్రాలు

**రుద్రవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిపి బాలస్వామిలు అన్నారు. సోమవారం రుద్రవరం మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని అమ్మవారిశాల, నాలుగురోడ్లకూడలి, పెద్దమ్మబయలు, సంతమార్కెట్, హైస్కూల్, ప్రధాన కూడలిలో చలివేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదుఅవుతున్నాయన్నారు. ప్రజలు వడదెబ్బ బారిన పడకుండ మంచినీటిని విరివిగా తాగాలన్నారు. ఈ ప్రాంతానికి ఇతరప్రాంతాల వారు ఎక్కువగా పనుల నిమిత్తం వస్తుంటారన్నారు. చలివేంద్రాలలో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుని మండుటెండల నుంచి ఉపశమనం పొందాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఓ సుబ్బారావు, వైకాపా నాయకులు బైరే బ్రహ్మం, కార్యదర్శులు గోపాల్, మల్లికార్జునరెడ్డి, సచివాలయసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ప్రారంభమైన అడ్మిషన్లు

**కొలిమిగుండ్ల, ఏప్రిల్7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-2026 మొదటి సంవత్సరం అడ్మిషన్లు ఏప్రిల్ 7వ తేది నుంచి ప్రారంభమయా ్యయని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఈసి మరియు ఎంబైపిసి గ్రూప్‌లు కలవాలని, ఇంగ్లిష్ మీడియం మరియు తెలుగు మీడియంలో విద్యాబోధన జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ప్రతి గ్రూప్‌లో 88 సీట్లు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరదలచిన వారు తమ వెంట పదవ తరగతి హాల్‌టికెట్ జిరాక్స్ కాపీని, రెండు పాస్‌ఫోటోలను, విద్యార్థి మరియు తల్లిదండ్రుల ఆధార్‌కార్డుల జిరాక్స్ కాపీలను తీసుకునివచ్చి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆఫీస్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు. అంతేకాక ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమైనట్లు వీరితోపాటు నూతనంగా చేరే విద్యార్థులకు కూడా తరగతులు ప్రారంభిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలియజేశారు.

## వక్ఫ్‌బోర్డు బిల్లు అమెన్‌మెంట్‌ను వెంటనే రద్దు చేయాలి

**బేతంచెర్ల, ఏప్రిల్7, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ముస్లిం మైనార్టీలకు ప్రసాదించిన హక్కులను కాలరాస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఏకపక్షంగా పార్లమెంట్‌లో అమెన్‌మెంట్ చేసిన వక్ఫ్‌బోర్డు బిల్లును వెంటనే రద్దు చేయాలని సీపీఐ, సీపీఎం, ముస్లిం మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పాతబస్టాండ్ నందు సీపీఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్ అధ్యక్షతన నల్లబ్యాడ్జీలతో సీపీఎం సీనియర్ నాయకులు యల్లయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు పిట్టల జాకీర్ హుస్సేన్, ముస్లిం సోదరులు నజీర్ అహమ్మద్, ముల్లా సయ్యద్, యువనాయకులు ఆరిఫ్‌లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మతం, కులం, జాతి విబేధం లేకుండా జీవించేందుకు అన్ని వర్గాలకు హక్కులు కల్పించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాజ్యాంగం ముస్లిం మైనార్టీలకు కల్పించిన హక్కులను కాలరాస్తూ వక్ఫ్‌బోర్డు బిల్లు అమెన్‌మెంట్‌ను పార్లమెంట్‌లో ఏకపక్షంగా ఆమోదించడం సిగ్గుచేటన్నారు. ప్రాంతీయ పార్టీలు అన్ని వర్గాలను సమానంగా చూస్తామంటూ అధికారాని ్న చేపట్టి టీడీపీ, జనసేన, వైఎస్సార్‌సీపీలు వక్ఫ్‌బోర్డు బిల్లుకు మద్దతు పలకడం సరికాదన్నారు. ముస్లిం మైనార్టీల మనోభావాలతోపాటు క్రిస్టియన్ మైనార్టీల మనోభావాలను దెబ్బతీసే విధంగా దేశంలో పాలన కొనసాగుతుందని దీనిని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు బిల్లు అమెన్‌మెంట్‌ను రద్దు చేయకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తిరుమలేష్, నాయకులు దస్తగిరి, జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ముస్లిం నాయకులు ఇబ్రహీమ్, షేక్షావలి, పలువురు సీపీఐ, సీపీఎం, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం

**చాగలమర్రి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయ పద్దతులతో పండించిన ఉత్పత్తులతో ఆరోగ్యంగా ఉంటారని తహశీల్దారు రవికుమార్, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, వ్యవసాయాధికారి రంగనేతాజీలు తెలిపారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ పద్దతులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల విక్రయస్టాల్‌ను మాస్టర్ ట్రైనర్ నాగేశ్వరరెడ్డి, పెద్దవంగలి, శెట్టివీడు యూనిట్ ఇంచార్జిలు కదిరిబాష, నిరంజన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన కూరగాయలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి సోమవారం ఈస్టాల్ ఏర్పాటుచేస్తామన్నారు. ప్రస్తుతం రసాయనాల ఆకుకూరలు, పండ్లు తినడం వలన అనేక జబ్బులకు గురవుతున్నారన్నారు. ఆరోగ్యం కోసం ఎలాంటి రసాయనాలు,క్రిమిసంహారకమందులు వాడకుండ సేంద్రీయ ఎరువులు, కషాయాలతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు అనురాధ, నయంతుల్లా, పిఆర్ ఎఇ కొండారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఐసిఆర్‌పిలు వీరభద్రుడు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్లతో నీటి సరఫరా

**ఆస్పరి,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని హాలిగేరి గ్రామానికి నాగనాథనహళ్ళి నుంచి వచ్చే నీరు రాక పోవడంతో ప్రజల దాహర్థిని తీర్చేందుకు సర్పంచ్ నింగమ్మ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. ఈ సంధర్భంగా ఆమె తనయుడు నాయుడు మాట్లాడుతు శ్రీరామ నవమి మరియు శ్రీఆంజనేయస్వామి జాతర సంధర్భంగా నీటి ఇబ్బంది తలెత్తకుండా ప్రతి వీధికి ట్యాంకర్‌తో సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు.

# న్యాయం కోసం రోడ్డెక్కిన క్రైస్తవులు..!

- భారీ ర్యాలీ-తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా
- ప్రవీణ్ ప్రగడాల మృతిపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలి




పెద్దకడుబూరు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త
క్రైస్తవ మతబోధకుడు ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతి క్రైస్తవ లోకాన్ని కలచి వేసిందని ఆయన అకాల మరణం క్రైస్తవులు జీర్ణించుకోలేకపోతున్నారని పాస్టర్ మృతి రోజురోజుకు ఎన్నో మలుపులు తిరగడం బాధాకరమని ఆయన మృతిపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని మంత్రాలయం పాస్టరేట్ కమిటీ ఆద్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో భారీ సంఖ్యలో దళిత క్రైస్తవులు తమకు న్యాయం కావాలంటూ రోడ్డెక్కారు. దొడ్డిమేకల సర్కిల్ నుండి బస్టాండ్ ఆవరణం వరకు ఎర్రని ఎండకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడి నుండి తహశీల్దార్ కార్యాలయం చేరుకుని వివాంట్ జస్టిస్ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయాలని నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ ఎమ్మిగనూరు డివిజన్ చైర్మన్ రెవరెండ్ చిన్నబాబు, పెద్దకడుబూరు సిఎస్ఐ చర్చి పాస్టర్ ముత్తు మనోహర్ బాబు,ఆర్‌సిఎం ఫాదర్ సంజీవరావు,జాలవాడి పాస్టర్ ప్రకాశం,జైపాల్,అగస్టిన్,దేవపుత్ర,ప్రభాకర్ తదితరులు మాట్లాడుతూ మార్చి నెల 24వ తేదీ హైదరాబాద్ నుండి రాజమండ్రికి వస్తున్న పాస్టర్ ప్రవీణ్ పగడాల రాత్రి 11గంటల సమయంలో అనుమానస్పదంగా మృతి చెందడం ప్రతి క్రైస్తవుడి హృదయం కలచివేసిందని ఆయన మృతిచెందిన మూడు వారాలు కావస్తున్నా నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పోస్టుమార్టం రిపోర్టు కూడా బయటపెట్టకపోవడం బాధాకరమన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఆయన మరణం క్రైస్తవులకు తీరని లోటు అని లౌకిక భారతదేశంలో ప్రజాస్వామ్యబద్దంగా ఏ మతం గురించి అయినా ప్రచారం చేసుకోవచ్చని కొంతమంది మతం ముసుగులో మరొక మతాన్ని అణచివేసే కుట్ర జరుగుతుందని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదన్నారు. పాస్టర్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం చేసేంతవరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. అనంతరం తహశీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందచేశారు. ర్యాలీలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ నిరంజన్‌రెడ్డి, ఏఎస్ఐ శివరాములు ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు చేయించారు. ఈ ఆందోళనకు సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న మద్దతిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ప్రసాదు,బాబు,రోగెన్న,జోసెఫ్, ముక్కరన్న,అర్లప్ప,సుందరం,పరమానందం,యువ రాజు,అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయంలో రాణించాలి

- మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి
- ఖరీఫ్-2025 కార్యాచరణ ప్రణాళిక



**గడివేముల, ఏప్రిల్07, ప్రభాతవార్త;** రైతులు ప్రకృతి వ్యవసాయంలో రాణించాలని మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి అన్ననరు. స్థానిక మహిళా మండలి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారిరి హేమసుందర్‌రెడ్డి, ఏపీఎం నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి హేమసుందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వ్యవసాయంలో అధిక రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగిస్తున్నారని, తద్వారా ఆహార ధాన్యాలు, కూరగాయలు, భూమి విషూరితం అవుతుందని, మానవాళి ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు, పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్య విలువలు పెంచుకోవాలని, నేల వాతావరణ కాలుష్యం తగ్గించవచ్చని తెలిపారు. ఏపీఎం నాగరాజు మాట్లాడుతూ భూమిలేని నిరుపేద మహిళలు 365 రోజులు పెరటి తోటలు వేసుకోవాలని, గ్రామస్థాయిలో ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవడానికి గ్రామసభ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పూర్తిగా ప్రకృతి వ్యవసాయం చేసే వారిని సీడ్ టూ సీడ్ రైతుగా పరిగణించి వారికి పండించిన పంటలకు మార్కెటింగ్ కోసం సర్టిఫికెట్ కూడా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతుసేవా కేంద్రం సిబ్బంది, మహిళా సమాఖ్య అధ్యక్షులు, వెలుగు వీఓఏలు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణం



**హాలహర్వి, ఏప్రిల్07, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్విలో సోమవారం సీతారాముల కళ్యాణోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాములవారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, జలాభిషేకం, గణపతిపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం సీతారాముల విగ్రహాలను గ్రామపురవీధులగుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉండుట్ల గ్రామ పంచాయతీకి జిల్లాస్థాయి అవార్డు

గడివేముల, ఏప్రిల్07, ప్రభాతవార్త;

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా ఆరోగ్య గ్రామ పంచాయతీగా గడివేముల మండలం ఉండుట్ల గ్రామ పంచాయతీ ఎంపికై జిల్లాస్థాయి అవార్డును నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతులమీదుగా సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ గంజర్ల గంగాధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధీర్‌నందలను గడివేముల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) వాసుదేవగుప్తా అభినందించారు. ఇలాగే అన్ని గ్రామ పంచాయతీలు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 17 అంశలకు సంబంధించి మంచి ఫలితాలను సాధించి రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అవార్డులను అందుకవాలని ఆకాంక్షించారు.

# స్వర్ణామృతప్రాసనం మందు చిన్నారుల ఆరోగ్యానికి ఎంతో మేలు...

- 168 మంది చిన్నారులకు స్వర్ణామృతప్రాసనం మందు పంపిణీ



**ఆదోనిలీగల్, ఏప్రిల్07, ప్రభాతవార్త;** స్వర్ణామృతప్రాసనం మందు చిన్నారుల ఆరోగ్యానికి ఎంతో మేలు అని దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్, అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆదోని పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) వారిచే 9వ విడత స్వర్ణామృత ప్రాసనం మందును దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు మందును వేశారు. ఈ సందర్భంగా దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్, అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా మాట్లాడుతూ అపురూప రోగనిరోధక స్వర్ణామృత ప్రాసనం మందును 168 మంది చిన్నారులకు అందజేయడం జరిగిందన్నారు. పిల్లలకు ఈ మందు వేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంచడానికి, మేధాశక్తిని, ఆయుష్షును, చర్మ సౌందర్యాన్ని, మానసిక ఎదుగుదలను పెంచడానికి దోహద పడుతుందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఇటీవల నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. స్వర్ణామృత మందును వేయడం ద్వారా తమ పిల్లల ఆరోగ్యం మెరుగు పడిందని పిల్లల తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా దాత కాకుబాళ్ నగేష్‌కు ,అవోపా సభ్యులకు చిన్నారులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవోపా కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు రఘు, రత్నయ్య, వెంకటేష్‌బాబు, అవోపా మరియు వామ్ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు మమతశ్రీ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ళు అరెస్టు

**తుగ్గలి,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని చెన్నంపల్లికి వెళ్ళే దారిలో కోతికట్ట ఆంజనేయస్వామి గుడి వద్ద తొమ్మిది మంది పేకాట రాయుళ్ళను అరెస్టు చేసినట్లుగా జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తెలిపారు. సోమవరం రాబడిన సమాచారం మేరకు దాడి చేసి పేకాట ఆడుతున్న 11 మందిలో ఇద్దరు పారిపోగా తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.19,440లు, మూడు బైకులు,5సెల్‌ఫోన్లు సీజ్ చేసి 11 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైన జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు.

# ఉప సర్పంచ్ ప్రమీలమ్మ రాజీనామా



**మద్దికెర, ఏప్రిల్07, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో గత నాలుగేళ్లుగా ఉప సర్పంచ్ పదవిలో కొనసాగిన ప్రమీలమ్మ సోమవారం పార్టీ ఆదేశాల మేరకు తన పదవికి రాజీనామా చేసినట్లు వైసీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప సర్పంచ్ పదవిలో ఉండి ప్రజలకు సేవ చేశారన్నారు. ఆమె సేవలు మరువలేనివన్నారు. పార్టీ కోసం మరింతగా పనిచేసి నిలబడతానని ప్రమీలమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, మాజీ ఇరిగేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, అగ్రహారం సర్పంచ్ బురుజుల విజయుడు, మాజీ సర్పంచులు శాంతన్న, సుధాకర్, బండారు అంజి, గంధం చంద్ర, చిత్రకంటి మల్లికార్జున, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతులకై నిధుల మంజూరుకు ప్రతిపాదనలు

- పీఆర్ ఏఈ సోమన్న

హాలహర్వి, ఏప్రిల్07, ప్రభాతవార్త; మండలంలోని ఆయా గ్రామాల రోడ్ల మరమ్మతులకై నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు పీఆర్ ఏఈ సోమన్న సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఛత్రగుడి నుంచి మోకాకు వెళ్లే రోడ్డుకు రూ.70 లక్షలు, చింతకుంట నుంచి కొక్కరచేడు మీదుగా సాకిబండ గ్రామానికి వెళ్లే రోడ్డుకు రూ.కోటి, నిట్రవట్టి నుంచి విరుపాపురం గ్రామానికి వెళ్లే రోడ్డుకు రూ.60 లక్షలు నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. నిధులు మంజూరైన వెంటనే రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

# శాంతిరాం కళాశాలలో ఆర్ట్ ఆఫ్ మైండ్ కంట్రోల్ పై సెమినార్..



**పాణ్యం ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** స్థానిక నెరవాడ శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల యందు సోమవారం గీత4 యూత్ సంస్థ వ్యవస్థాపకులు హరి దాస్ స్వామి గారిచే ఆర్ట్ ఆఫ్ మైండ్ కంట్రోల్ పై మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులకు సెమినార్ నిర్వహించడం జరిగినది. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తి తన మనసును తన కంట్రోల్లో ఎలా వుంచాలి, దాని ఆవశ్యకత తద్వారా పొందే పలితాలు తదితర విషయాలను వివరించడం జరిగినది. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ విద్యార్థులు యిలాంటి సెమినార్ల ద్వారా మంచి విషయాలను తెలుసుకొని ప్రవర్తించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ ఓ డి డా.బి.శేషయ్య, కోఆర్డినేటర్స్ వెంకటేశ్వర్లు, రాజశేఖర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ చేరేందుకు అడ్మిషన్లు ప్రారంభం..

**పాణ్యం ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ పివి రామన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఏడవ తేదీ నుంచి తరగతులు ప్రారంభ అయినాయి వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు మరియు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే మొదటి సంవత్సరం చేరబోవు విద్యార్థులు పదవ తరగతి హాల్ టికెట్ ద్వారా ప్రవేశం పొందవచ్చని వారికి ఈ నెల 24వ తేదీ వరకు ప్రథమ సంవత్సరంలోని బ్రిడ్జి కోర్స్ అమలు అవుతుందని చెప్పారు .కళాశాలలో చదివిన ఎంతోమంది పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉండటం గొప్పతనమని అన్నారు మండల విద్యార్థినీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని కళాశాలలో చేరి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపల్ రామన్ తెలియజేశారు.

# ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న కూటమి ప్రభుత్వం

వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి



**హోళగుంద ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం చలగాటమాడుతుందని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కేగిరి అన్నాడు ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ 3500కోట్లు బకాయిలు చెలించాలి రాష్ట్రము లో అన్ని నెట్ వర్క్ ఆసుపత్రి లు సమ్మెోదిగడం తో పెద మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నరాన్నారు కూటమి ప్రభుత్వం అధికారం లో రాగానే ఆరోగ్య శ్రీ పథకం అములు చేయకుండా ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు జగన్మోహన్ రెడ్డి అధికారం ఉన్నప్పుడు ప్రజలు ఆసుపత్రి వెళ్లినా తర్వాత ఎవరు కూడా ఇబ్బంది పడకుండా ఆరోగ్యశ్రీ పథకం గురించి పరిశీలించవారు రాష్ట్రము 45లక్షలమందికి పైగా 13000కోట్లు ప్రయజనం చేకూరింది దేశం లో ఎక్కడ లేని విదంగా 17 వైద్య కళాశాల కు శ్రీకారం చుట్టారు వారు పేర్కొన్నారు పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని వెంటనే బొకాయిలు చెల్లించి ఆరోగ్యశ్రీని పునః ప్రారంభించే ల చర్యలు చేపట్టాలని వారు తెలిపారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీ జెండాను చించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**హాళగుంద ఏప్రిల్ 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ ఫ్లెక్సీ జెండాను చించిన వారిపై కఠినంగా శిక్షించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది అన్నారు ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం దళితులైనటువంటి మేము భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కోసం లింగంపల్లి గ్రామంలో భూమి పూజ చేయడం జరిగిందన్నారు గ్రామకంఠం బంజారా దొడ్డి గవర్నమెంట్ స్థలంలో అంబేద్కర్ ఫ్లెక్సీని మరియు జండను ఆవిష్కరించడం జరిగిందన్నారు అదే గ్రామానికి చెందిన కొంతమంది అగ్ర కులస్తులు దాన్ని చూసి జీర్ణించలేక నిన్నటి రోజున రాత్రి గ్రామానికి చెందిన కొంతమంది అగ్ర కులస్తులు ఫ్లెక్స్ ను మరియు జండా కట్టాను ను తొలగించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘోరంగా అవమానపరిచి ఫ్లెక్సీ ని చింపడం జరిగిందన్నారు దీనిపై విచారించి ఫ్లెక్సీ జెండాను చింపిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఫ్లెక్సీ చించిన వారినిగ్రామ బహిష్కరణ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ యూత్ అధ్యక్షుడు వెంకటరాముడు మాల మహానాడు కన్వీనర్ భారత్ మాల మహానాడు నాయకులు మల్లికార్జున హనుమంతు రాముడు భీమలింగ మల్లి మూర్తి రమేష్ పాల్గొనడం జరిగింది

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వడ్డేమాన్ శంకరప్ప పార్థివ దేహానికి నివాళులర్పించిన. కూటమి

: కార్యకర్తలకు అండగా ఉంటాం.ఆదోని శాసనసభ్యులు పార్థసారథి వాల్మీకి.



**ఆదోని రూరల్ ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** నియోజకవర్గ ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని విక్టరీ పేటకు చెందిన వడ్డెమన్ శంకరప్ప తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీకి ఎన్నలేని కృషి చేశారని ఆయన దేహానికి ఆదోని శాసనసభ్యులు పార్థసారథి వాల్మీకి పూలమాలతో శ్రద్ధాంజలి గటించారు అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు అండగా ఉంటుందని అన్నారు కీర్తిశేషులు వడ్డేమాన్ డ్రైవర్ శంకరప్ప కుమారులు వడ్డెమన్ పెద్ద గోపాల్ వడ్డెమన్ చిన్న గోపాల్ విఎం వీరేష్ బసవరాజు వారి కుటుంబానికి అండగా ఉంటామని ఆదోని శాసనసభ్యులు మనో దెర్యం ఇచ్చారు మరియు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు ఆదోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆదోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మధిరె భాస్కర్ రెడ్డి రామచంద్ర ఆదోని బిజెపి నాయకుడు బోయ నాగేంద్ర బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనిగిరి నీలకంఠ కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకుడు మాజీ కౌన్సిలర్ దిలీప్ దొక మొదలగు రాజకీయ నాయకులు వడ్డేమాన్ డ్రైవర్ శంకరప్ప పార్టీవ దేహానికి ధన్యవాదాలు అర్పించారు

# ముస్లింలకు అన్యాయం చేసిన చంద్రబాబు



**నందికొట్కూరు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మైనార్టీ ముస్లింలకు ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడ చంద్రబాబు అమలు చేయకుండా తీవ్ర అన్యాయం చేశాడని ముస్లిం మైనార్టీ నాయకుడు దౌలత్‌బాష తెలిపారు, సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు అధికారం కోసం ముస్లిం మైనార్టీలను నమ్మించి గెలచిన తరువాత వక్ఫ్‌బోర్డు బిల్లుకు మద్దతు ఇచ్చి ముస్లింలకు మోసం చేశాడని, దీనిని టిడిపి ముస్లింలు గ్రహించి చంద్రబాబును వ్యతిరేకించాలని, రానున్న అన్ని ఎన్నికలలో కూటమి ప్రభుత్వాని బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. మసీదులలో మౌజర్, ఇమామ్‌లకు జీతాలు ఇస్తామని ఇంత వరకు ఇవ్వలేదని వెంటనే జీతాలు విడుదల చేయాలని ఆయన కోరారు.

# టీడీపీ అధిష్టానం 2023లో ప్రవేశపెట్టిన మన టిడిపి యాప్ శ్రీశైలం నియోజకవర్గంలో మొదటి స్థానం

: రాష్ట్రంలో 94వ స్థానం సాధించిన తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పసిఫిల్ మున్నా
: శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో యువ రాజకీయం



**ఆత్మకూరు ఏప్రిల్7 ప్రభాతవార్త :** శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్న (మన టిడిపి...యాప్) ద్వారా నియోజకవర్గంలోనే నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచారని చెప్పవచ్చు. 2023 సంవత్సరంలో ఈ యాప్ ను తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రవేశపెట్టింది ఈ యాప్ ద్వారా టిడిపి పార్టీ పై వైసీపీ పార్టీ నేతలు విమర్శలకు విప్లవ ఆత్మకమైన కౌంటర్లు పోస్ట్ చేస్తూ సోషల్ మీడియా ఫేస్బుక్ వాట్సాప్ ట్విట్టర్ మరియు ఇతర సామాజిక మధ్యమాలలో టిడిపి పార్టీ యాప్ కు పెట్టిన 10 లక్షల పాయింట్లు సాధించి నేడు శ్రీశైలం నియోజకవర్గం లో మొదటి స్థానంలో నిలిచిన పసిఫిల్ మున్నా నేడు టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా 94వ స్థానం నిలిచడంతో స్నేహితులు శ్రేయోభిలాషులు పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. 14 స్టేజీలు ఉన్న ఈ యాప్ పూర్తి చేసినవారికి ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసే అవకాశం ఉంటుంది. మన టిడిపి... యాప్ లో వచ్చే ప్రతి పోస్టులు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసి 10 లక్షల పాయింట్లు సాధించిన శ్రీశైలం నియోజకవర్గం నుంచి తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తో ప్రత్యేకంగా కలిసే అవకాశం దక్కనున్నట్లు సమాచారం. ముఖ్యంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గంలో టిడిపి పార్టీలో తెలుగు యువత మైనార్టీ నాయకుడిగా పార్టీ సేవా కార్యక్రమాలు చేస్తూ మరోవైపు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ ద్వారా ఎంతోమంది క్రీడాకారులకు శిక్షణ నైపుణ్యాన్ని అందిస్తూ పసిఫిల్ మున్నా అందించిన పార్టీ సేవా కార్యక్రమాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని పలువురు మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నేడు టిడిపి పార్టీలో యువతకు ఆదర్శంగా ఉంటూ క్రీడాకారులకు రాష్ట్ర,జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించడం రాష్ట్రవ్యాప్తంగా పసిఫిల్ మున్నాకు ప్రత్యేక రాజకీయ గుర్తింపు రావడం మంచి శుభ పరిణామం. పార్టీ జెండా మోసిన ప్రతి నాయకుడికి టిడిపి పార్టీలో ఫలితం దక్కుతుందనే విషయాన్ని పసిఫిల్ మున్నా గుర్తు చేశారు. నియోజకవర్గ స్థాయిలో టిడిపి పార్టీ కోసం క్రీడాకారులకు తమ జీవితాన్ని అంకితం చేస్తానని ఆదివారం పత్రిక విలేకరులకు తెలియజేశారు.పార్టీలో క్రీడల్లో సేవ చేసే అవకాశం కల్పించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారికి రుణపడి ఉంటానన్నారు

# 13న లక్ష్మాపురంలో జిల్లా స్థాయి కబడీ పోటీలు

పగిడ్యాల, ఏప్రిల్ 7,ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురష్కరించుకుని నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురంలో సిఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13న జిల్లా స్థాయి కబడీ పోటీలు నిర్వహిస్తున్నట్లు లక్ష్మాపురం సిఎస్ఐ సంఘ పెద్దలు, యూత్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన జట్లకు మొదటి బహుమతి రూ. 20.000లు, రెండవ బహుమతి రూ. 15.000లు, మూడవ బహుమతి రూ. 10.000లు, నాల్గవ బహుమతి రూ. 5,000లు, ఐదవబహుమతి రూ. 3,000లు దాతల చేతులమీదుగా నగదు బహుమతులు అందజేస్తామనీ నిర్వాహకులు తెలిపారు. ఆసక్తిగల కబడీ జట్లు 13వతేదీ ఉదయం 9గంటలలోపు ప్రవేశరుసుము రూ.500లు చెల్లించి తమ జట్లపేర్లను నమోదు చేసుకోవాలనీ, కబడీ జట్లకు భోజనవసతి వుంటుందన్నారు. కబడీ జట్లు హోంటీం మాత్రమే పాల్గొనాలనీ, ఆధార్‌కార్డుతప్పనిసరి అనీ,ఈ కబడీ పోటీలను నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం, ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి ప్రారంభిస్తారన్నారు. వివరాలకు 9347660811, 9390524314, 9347807530, 9949790153, 8886349499 సెల్ నెంబర్లను సంప్రదించాలనీ నిర్వాహకులు కోరారు.

# అత్యంత వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

చాగలమర్రి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలంలోని కొలుములపేట గ్రామంలో శ్రీరామనవమి పండుగ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వేదపండితులు సీతారాములకు కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. హాజరైన భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు. అనంతరం గ్రామంలో గ్రామోత్సవంలో భాగంగా సీతారాములకు ఊరేగింపు నిర్వహించారు.

# చలివేంద్రం ప్రారంభం

పెద్దకడుబూరు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త

వేసవిని దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఫ్రెండ్స్ ఆద్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణం నందు సోమవారం చలివేంద్రాన్ని నాగరాజు, సతీష్,రఘులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి తాకిడికి ప్రజల దాహార్తిని తీర్చడానికి గత ఐదేళ్లుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఈ సంవత్సరం కూడా చలివేంద్రాన్ని కొనసాగించాలనే ఉద్దేశ్యంతో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజలు,గ్రామస్తులు చలివేంద్రం నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నీటిని వృధా చేయకుండ వాడుకోవాలన్నారు.

# 11న పగిడ్యాల మండల సర్వసభ్యసమావేశం

- ఎంపిడిఓ సుమిత్రమ్మ

**పగిడ్యాల, ఏప్రిల్ 7,ప్రభాతవార్త :** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మండల పరిషత్ సాదారణ సర్వసభ్యసమావేశం మండల పరిషత్ సమావేశభవనంలో ఈ నెల 11వతేదీన ఎంపిపి మండ్ల రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరుగతుందనీ ఎంపిపి శ్రీమతి సుమిత్రమ్మ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జెడ్పీటిసి సభ్యులు, కో-ఆప్షన్ మెంబరు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు మండల స్థాయి అధికారులందరు తమ శాఖకు సంబంధించిన అమలులోఉన్న ప్రభుత్వపథకాలపై క్లుప్తంగా తమ ప్రగతి నివేధికలను 20 కాపీలను మండల పరిషత్ కార్యాలయానికి అందజేయాలన్నారు. మండల సాధారణ సమావేశానికి హాజరుకాని అధికారులజాబితాను తదుపరి చర్యనిమిత్తం నంద్యాల జిల్లా కలెక్టర్‌కార్యాలయంకు అందజేస్తామనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వాల్మీకి మహర్షి విగ్రహా ప్రతిష్ట

**తుగ్గలి,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలోని గ్రామ పంచాయితీ కార్యాలయం సమీపంలో వాల్మీకి మహర్షి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహం ఊరేగింపు అనంతరం నూతనంగా నిర్మించిన మండపంలో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో మహర్షి విగ్రహాన్ని నిర్ణయించిన సమయానికి ప్రతిష్టించారు. ఈ సంధర్భంగా గ్రామంలో ఆడపడుచులు ఒడి బియ్యంతో కొత్తబట్టలు ధరించి మహర్షి మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. విగ్రహా పత్రిష్ట కార్యక్రమానికి సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు.

# హెచ్ మురవనిలో సీతారాముల కళ్యాణ రథోత్సవ వేడుకలు

- వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు - భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

పెద్దకడుబూరు,ఏప్రిల్ 4,ప్రభాతవార్త

మండల పరిధిలో హెచ్ మురవనిలో వెలసిన సీతారాముల స్వాముల రథోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం వైభవంగా జరిగాయి. ప్రతిఏటా ఉగాది పండుగ తర్వాత 9వరోజున శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ రథోత్సవ వేడుకలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. గ్రామ పెద్దలు,ఆలయ పూజారుల ఆద్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల సందర్భంగా దేవాలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా ప్రత్యేకంగా అలంకరించారు. వేదపండితుల పూజల అనంతరం సాయంత్రం వేలాదిమంది భక్తుల మద్య సీతారాముల రథోత్సవాన్ని లాగారు. వేడుకల సందర్భంగా ఎస్ఐ నిరంజన్‌రెడ్డి ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సత్యగౌడ్,నరసయ్య,రామలింగడు,జయన్న,యోహాన్,అంజినయ్య, రంగన్న,వైసిపి నాయకులు దేవదానం, పరమేష్,వెంకటేష్,ఉరుకుందు,గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పగిడ్యాల పిహెచ్‌సిలో కుక్కకాటుకు వ్యాక్సిన్స్అందుబాటులో ఉన్నాయి

- వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్

**పగిడ్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** పగిడ్యాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కుక్కకాటుకు సంబంధించి వ్యాక్సిన్స్ అందుబాటులో ఉన్నాయనీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కుక్కకాటుకు గురైనవారికి సూదుమందులు ఏఆర్‌వీ వ్యాక్సిన్లు 250 వైల్స్అందుబాటులో ఉన్నాయనీ కుక్కకాటుకు గురైన వారు ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వచ్చి వ్యాక్సిన్స్ వేయించుకోవాలనీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు.

# ఘనంగా విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

**తుగ్గలి,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎస్సీ కాలనీలో శ్రీ సుంకులాపరమేశ్వరిదేవి అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గతంలో ఉన్న ఆలయాన్ని దాతల సహకారంతో జీర్ణోద్దరణ చేశారు. సోమవారం అమ్మవారి విగ్రహాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణలతో ప్రతిష్టి చేశారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు తమ మొక్కులను తీర్చుకున్నారు.

# దీర్ఘకాలిక అపరిష్కృత భూసమస్యలకు పరిష్కారం

- 16మంది రైతులకు డినోటిపై పత్రాల పంపిణీ : జిల్లా కలెక్టరు




**నంద్యాల, ఏప్రిల్ 7,ప్రభాతవార్త ప్రతినిధి:** చుక్కల భూములు, 22ఎ1భూములు, నిషేధిత జాబితాలో ఉండి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి 16మంది రైతులకు డినోటిపై చేసిన క్లియరెన్సు పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టరు జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాసమస్యల పరిష్కారవేదికలో భాగంగ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను పరిష్కరించి డినోటిఫై పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారవేదికలో భూసమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి నిషేధిత జాబితా నుంచి 16మంది రైతులకు డినోటిపై పత్రాలు పంపిణీ చేశామన్నారు. 22ఎ1భూములు గత ఐదు నుంచి ఆరు సంవత్సరాలు వివిధ సమస్యలతో పెండింగ్‌లో ఉండి పరిష్కారం కాని సమస్యలను రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత తహశీల్దార్లు, ఆర్‌డిఓలు, సెక్షన్ సిబ్బంది త్వరితగతిన భూసమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బాధిత సర్వేనెంబర్ల రైతులను ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిఫై చేయాలని సంబంధిత రిజిస్ట్రార్‌లను కలెక్టరు ఆదేశించారు.దీర్ఘకాలిక భూసమస్య బాధితులైన 16మందికి డినోటిఫై పత్రాలను అందజేశామన్నారు. అందులో ఉన్న వారి వివరాలను కలెక్టరు వివరించారు. రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టరుకు అభినందనలు తెలియజేశారు.

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా




**నంద్యాల, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవిలో మండుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి సూచించారు.సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజాపరిష్కారవేదిక అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వేసవి జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి జాయింటుకలెక్టర్ రామునాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ, నంద్యాల ప్రభుత్వ వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆనందకుమార్, జిల్లా హాస్పిట్ సూపరిండెంట్ మల్లీశ్వరి, ఇంచార్జి వైద్యవిధాన పరిషత్ కోఆర్డినేటర్ డా.లలిత, జిల్లాకోశాధికారి నాగేశ్వరరావు, డిఎఫ్ఓ సమ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వేసవిలో తెలుపురంగు పలచటి కాటన్ వస్త్రాలను ధరించాలన్నారు. సాధ్యమైనంతవరకు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటలవరకు బయటకి వెళ్లకపోవడమే మంచిదన్నారు. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపి, రుమాలు వంటివి తీసుకువెళ్లాలన్నారు. వడదెబ్బసమస్య ఏర్పడితే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సంప్రదించి చికిత్స పొందాలన్నారు. నలుపురంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదన్నారు. ఎండాకాలంలో ఏ సమస్య వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలని కలెక్టరు సూచించారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కరపత్రాలను, బ్యానర్లను జిల్లా కలెక్టరు ఆవిష్కరించారు.

## అడవిపంది మాంసం.. స్వాధీనం

- ఇరువురి అరెస్టు



**రుద్రవరం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

రుద్రవరం అటవీసెక్షన్ పరిధిలోని లోతు వంక సమీపంలో ఆదివారం మధ్యాహ్నం అడవిపంది మాంసంతో సహా రుద్రవరం గ్రామానికి చెందిన ఇరువురిని అరెస్టు చేసినట్లు అటవీ అధికారులు సోమవారం తెలిపారు. అరెస్టు చేసిన వారిలో రుద్రవరానికి చెందిన కేశబోయిన సాంబశివరావు, కేశబోయిన చిన్నమల్లేష్‌లు ఉన్నారు. డిడిపిటి నంద్యాల వారి ఆదేశాలమేరకు ఎస్‌బి శ్రీనివాసరెడ్డి, సబ్ డిఎఫ్ఓ శ్రీపతినాయుడుల సూచనల మేరకు నిందితులను సోమవారం ఆళ్లగడ్డ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీరేంజ్ ఆఫీసర్ అహోబిలం సెక్షన్ ముర్తుజావలి, డి.వనిపెంట ఫారెస్ట్‌సెక్షన్ ఆఫీసర్ టి.రామక్రిష్ణ, ఫారెస్ట్‌బీట్ ఆఫీసర్ సురేంద్రగౌడ్, ప్రొటెక్షన్ వాచర్ సంజీవ,తదితరులు పాల్గొన్నారు.

## హైవే ఇరుపక్కల హైట్ ఐరన్ స్తంభాలు

- ఆందోళనలో రంగాపురంవాసులు
- పనుల నాణ్యతకు తిలోదకాలంటున్న జనం



**బేతంచెర్ల, ఏప్రిల్7, ప్రభాతవార్త:** విద్యుత్‌లో ఆధునిక విధానాలు రాక ముందు వినియోగించిన ఐరన్ స్తంభాలతో ప్రమాదం చోటు చేసుకుంటుందని తొలగిస్తున్న ప్రభుత్వాలు హైవే ఇరుపక్కల ఏ పట్టణంలో లేని విధంగా విద్యుత్ ఐరన్ టవర్లను ఏర్పాటు చేయడంతో ప్రజలు ఎక్కడ ప్రాణాపాయం జరుగుతుందోనని ఆందోళనలో ఉండగా ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో గాలి వాన భీభత్సంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి తీవ్ర నష్టం వాటిల్లడంతో మరింత ఆందోళన వ్యక్తమవుతుంది. దీనికితోడు విద్యుత్ టవర్లను బిగించడంలో నాణ్యత లోపం అగుపిస్తుందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓర్వకల్లు మండలం చెన్నంశెట్టిపల్లె నుండి డోన్ వరకు వేస్తున్న 340బీ జాతీయ రహదారి బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో వెలుతుంది. ఎన్నో విధాలుగా ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు హైవేకి ఇరువైపులా ఐరన్ ఫ్రేమ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఇరువైపులా సర్వీసు రోడ్లకు పక్కనే భారీ ఎత్తైన ఇనుప విద్యుత్ టవర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. వీటి బరువు వందల కేజీల్లో ఉంటుంది. అయితే వీటికి తగిన రీతిలో సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేయడంలేదని ఆందోళన వ్యక్తమవుతుంది. సరైన లోతు నుండి దిమ్మెలు ఏర్పాటు చేయకపోవడం నాణ్యత పాటించడంలేదని కొందరు ఆరోపిస్తున్నారు. మరికొందరు జనావాసాల మధ్య ఐరన్ విద్యుత్ టవర్లు ఉండడంతో ముక్కుపచ్చలారని చిన్నారులు ఆటవిడుపుగా ఆ టవర్ల వైపు వెళ్లి వాటిని తాకితే ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటాయోనన్న ఆందోళన వ్యక్తమవుతుంది. గతంలో ఏర్పాటుచేసిన ఇనుప విద్యుత్ ఫోల్స్‌ను తొలగిస్తున్న అధికారులు నూతనంగా ఈ ఐరన్ విద్యుత్ టవర్లను ఏర్పాటు చేయడం ఏమిటోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతుంది. విద్యుత్ లైన్లు



హైవేల పై ఒకపక్క నుండి మరో పక్కకు మార్చేందుకు మాత్రమే ఇలాంటి టవర్లు ఉపయోగించడం జరుగుతుంది. అయితే పెద్ద పెద్ద నగరాల్లో సైతం ఇలాంటి విద్యుత్ టవర్లు ఎక్కడ కనిపించవు. కాని ఆర్ఎస్ రంగాపురంలో మాత్రమే ఈ విద్యుత్ ఇనుప టవర్లను ఏర్పాటు చేయడం ప్రజల్లో ఆందోళనకు దారితీస్తుంది. దీని పై జాతీయ రహదారి అధికారులు, విద్యుత్ అధికారులు ప్రజల్లో అవగాహన పెంచి ఆందోళనకు తెరదించుతారా లేదా మరో మార్గంలో వీటి ప్రమాదం నుండి ప్రజలకు విముక్తి కల్పిస్తారా అన్నది వేచి చూడాల్సిందే.

## బొమ్మిరెడ్డిపల్లికి చేరిన వైకాపా మద్దతుదారుల కుటుంబాలు

- గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు..
- 25 కుటుంబాలు గ్రామంలో చేరిక...
- గ్రామంలో చేరిన వైకాపా నాయకుని కారు అద్దాలు ధ్వంసం..



**వెల్దుర్తి,ఏప్రిల్7,ప్రభాతవార్త**

మండలంలోని బొమ్మిరెడ్డిపల్లిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త గిరినాథ్ చౌదరి హత్య అనంతరం హత్యకేసులో ముద్దాయిలుగా ఉన్న వైకాపా మద్దతు దారులు సోమవారం హైకోర్టు ఉత్తర్వులతో పోలీసుల రక్షణతో తిరిగి గ్రామంలోకి అడుగుపెట్టి వారి ఇళ్లకు చేరారు.ఇరువర్గాల వారితో పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య మాట్లాడి కోర్టు ఉత్తర్వుల మేరకు గ్రామంలో వారిని వదిలినట్లు తెలిసింది.అల్లుగుండు పెట్రోల్ బంక్ వద్ద నుంచి పోలీస్ పహారా నడుమ దాదాపు 25 కుటుంబాలను గ్రామంలోకి తీసుకువచ్చారు. అయితే వైకాపా నాయకులు చక్రపాణిరెడ్డికి చెందిన కారు అద్దాలను పగులగొట్టినట్లు బాధితులు తెలిపారు.దీంతో డిఎస్పీ ఆధ్వర్యంలో వెల్దుర్తి,కర్నూలు సిఐలు మధుసూధన్‌రావు,రామయ్యనాయుడుల పర్యవేక్షణలో వెల్దుర్తి,క్రిష్ణగిరి ఎస్సైలు అశోక్,మల్లికార్జున పోలీస్‌బందోబస్తు చర్యలు చేపట్టారు.పోలీస్ అధికారులు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పికెట్ ఏర్పాటుచేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. వైకాపా మద్దతుదారులు మీడియాతో మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు 10నెలల తర్వాత తాము పోలీస్‌అధికారుల రక్షణలో తిరిగి గ్రామానికి చేరుకున్నామన్నారు.

## ఎక్సైజ్‌శాఖ ఎస్సైగా బాష్యం శ్రీనువాసులు

**నందికొట్కూరు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:**



నందికొట్కూరు ఎక్సైజ్‌శాఖ ఎస్సైగా బాష్యం శ్రీనువాసులు సోమవారం పదవి భాధ్యతలు చేపట్టారు.కర్నూలు జిల్లా పత్తికొండ ఎక్సైజ్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తు ఎస్సైగా పదోన్నతిపై ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. సి.ఐ.రామాంజనేయులును మర్యాద పూర్వకంగా కలిసి రిపోర్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జఫ్రుల్లా పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ పట్టణ సిఐగా యుగంధర్ బాధ్యతలు



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ సిఐగా యుగంధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పట్టణ సిఐ చిరంజీవి బదిలీకావడంతో ప్రొద్దుటూరు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిఐ యుగంధర్ బదిలీలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డలో శాంతిభద్రతలు నెలకొల్పెందుకు కృషిచేస్తానన్నారు. అలాగే అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని ఆయన తెలిపారు.

## నాటుసారా తయారు చేస్తే జైలుకు తరలిస్తాం

- ఎక్సైజ్ సీఐ సైదుల్ హెచ్చరిక
- 20 లీటర్ల నాటుసారా, 40 కేజీల బెల్లం స్వాధీనం

**ఆదోనిటౌన్, ఏప్రిల్07, ప్రభాతవార్త;**



అక్రమంగా ఎవరైనా నాటుసారా తయారు చేసినా, సరఫరా చేసినా అలాంటి వారిని జైలుకు తరలిస్తామని ఆదోని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె. సైదుల్ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆదోని పట్టణం బోయ గేరి లో 20 లీటర్ల నాటుసారా, 40 కేజీల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బోయ శివ అనే వ్యక్తిని అరెస్టు చేసి, బెల్లం అమ్మిన వ్యక్తి కుల్లూరు గురురాజు (గురురాజా ట్రేడర్స్)పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. నాటుసారా తయారీ, సరఫరా జరగకుండా ఉక్కుపాదం మోపుతామన్నారు. నాటుసారా తయారు చేసే వారి వివరాలను తమకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పండుగ రథోత్సవంలో పాణ్యం ఎమ్మెల్యే

**కల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

కల్లూరు మండలం కొంగనపాడు గ్రామంలో మరియు పుసులూరు గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో భాగంగా రథోత్సవం పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించాలని ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆవిష్కార్ - 2025 అశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో టెక్నికల్ ఫెస్ట్



**కర్నూలు, ఏప్రిల్ 07, ప్రభాతవార్త :**

అశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ స్మార్ట్ క్యాంపస్ లో టెక్నికల్ ఫెస్ట్ ఆవిష్కార్ - 2025 ఉత్సాహభరితంగా జరిగింది. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ రంగంలో ఆధునిక విధానాలపై పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా మేధస్సు, మరియు ప్రావీణ్యతను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ వేడుక జరగడం విశేషం. రాష్ట్రం నలుమూలల నుండి మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు, పోస్టర్ ప్రెజెంటేషన్స్, పేపర్ ప్రెజెంటేషన్స్ ను ప్రదర్శించారు. ముఖ్యంగా సస్టైనబిలిటీ, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ టెక్నాలజీ వంటి ఆధునిక అంశాలపై ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనలను ప్రముఖ విద్యావేత్తలు జ్యూరీలుగా వ్యవహరించి తమ విలువైన సూచనలు అందించారు. జ్యూరీ సభ్యులుగా వ్యవహరించిన విద్యావేత్తల వివరాలు ఇలా ఉన్నాయి. డా. ఆర్. సీతారాం - ఐఐఐటీడీఎమ్ కర్నూలు, ప్రొఫెసర్ జి. శ్రీధర్ - జెఎన్‌టియు అనంతపురం, డా. వి. నరసింహులు - ఆర్జీఎం కాలేజ్, డా. రామేశ్వరరెడ్డి - పుల్లారెడ్డి కాలేజ్, డా. ప్రసన్న - పుల్లారెడ్డి కాలేజ్, డా. టి. స్వాతి - పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్, డా. జి.రేణుకా - రాయలసీమ యూనివర్సిటీ. ఈ కార్యక్రమంలో వారు ప్రేరణాత్మక ప్రసంగాలు ఇచ్చి, విద్యార్థులను పరిశోధనాపరమైన దిశగా ముందుకెళ్లమని ప్రోత్సహించారు. అనంతరం విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రిన్సిపల్ డా. ఆర్. నవీన్ మాట్లాడుతూ ఆవిష్కార్ - 2025,విద్యార్థుల సాంకేతిక ప్రతిభను ప్రదర్శించడానికి ఒక గొప్ప వేదికగా నిలిచింది, సమాజానికి ఉపయోగపడే పరిష్కారాలను కనుగొనాలనే ఆలోచనను విద్యార్థుల్లో పెంపొందించింది అని అన్నారు

## రమణీయం..సీతారాముల రథోత్సవం



**కొత్తపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



కొత్తపల్లె మండలంలోని ఎదురుపాడు గ్రామంలో గ్రామ పెద్దలు కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో సీతారాముల రథోత్సవం సోమవారం పురోహితులు హరి కృష్ణ, బానాల రామమోహన్ ఆచార్యులు వేదమంత్రాల నడుమ గ్రామపెద్దల సమక్షంలో అంగరంగవైభవంగా జరిగింది. ముందుగా భక్తులు గ్రామస్థులతో కలిసి ఆలయ పురోహితులు సీతారాముల ఉత్సవమూర్తుల విగ్రహాలను గ్రామమంతా పల్లకి లో ఊరేగించారు. రథాన్ని పూలమాలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. సీతారాముల దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను రథంలో విహారింపచేసి ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. మేళ తాళాలు భాజాభజంత్రీలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామంలోని పురవీధుల వెంట ఊరేగింపుగా రథోత్సవ కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. రథాన్ని భక్తులు లాగుతుండగా గ్రామస్థులు, మహిళలు యువతులు ఉత్సవమూర్తులకు కాయకర్పూరం సమర్పించి సీతారాములను భక్తిశ్రద్ధలతో పూజించుకున్నారు. రథోత్సవం ముందు మణిశ్రీ దుర్గాదేవి అమ్మవారి వేషధారణలో కళాకారుడు సాంప్రదాయ నృత్యం చేస్తు భక్తులకు, గ్రామస్థులకు కనువిందు చేశారు. జరుగుతున్న రథోత్సవ సన్నివేశాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు.

## బీసీల సమరభేరిని విజయవంతం చేయండి



**ఆలూరు,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:**

బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కారించుకొని బీసీల సమరభేరిని నిర్వహిస్తున్నామని దానిని జయప్రదం చేయాలని బహుజన సమాజ్‌పార్టీ జిల్లా అధ్యక్షులు జయరాజ్ తెలిపారు. సోమవారం స్తానిక అంబేద్కర్ కూడలిలో బీసీల సమరభేరి పోష్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు బీసీల కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 26 జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఏ పార్టీ కూడా రిజర్వేషన్ పాటించేందుకు సుముఖంగా లేరన్నారు. బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడైన కాన్సీరాం పోరాటం వల్ల బీసీలకు 27శాతం వచ్చిన విషయాన్ని బీసీలు గుర్తించుకోవాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీల అత్యధిక స్తానాల్లో ఎమ్మెల్యే సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామలింగయ్య, శాంతన్న, ఎర్రన్న, నాగేష్, తిప్పన్న,రవిచంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్7, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవేంద్ర శర్మ, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే రీ సర్వే

**హాలహర్వి, ఏప్రిల్07, ప్రభాతవార్త;** భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ నజ్మాభాను అన్నారు. సోమవారం మండలంలోని అర్ధగేరి గ్రామంలో రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూముల రీ సర్వేను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు.. రీ సర్వేలో భాగంగా రైతులు భూముల సరిహద్దులు చూపించి భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వం భూములు గుర్తించడం జరిగిందన్నారు. రైతులు రీ సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రావణభార్గవి, డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, వీఆర్వోలు రాఘవేంద్రస్వామి, సతీష్, లింగప్ప, ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.

## పగిడ్యాలలో వైభవంగా రథోత్సవం

**పగిడ్యాల, ఏప్రిల్ 7,ప్రభాతవార్త**

శ్రీరామనవమి పండుగ సందర్భగా మండల కేంద్రమైన పగిడ్యాలలో సోమవారం రాత్రి 6.30 గంటలకు రథోత్సవం వైభవంగా జరిగింది. దేవాతామూర్తుల విగ్రహాలను రథంపై కూర్చోబెట్టి భాజా భజంత్రీలతో పురవీదుల గుండా ఊరేగింపు నిర్వహించారు. సమీప గ్రామాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి కాయ కర్పూరం అందజేశారు. రథోత్సవం కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనడంతో పురవీదులు జనంతో కిక్కిరిసిపోయాయి. ఈ కార్యక్రమంలో శ్రీచెన్న కేశవస్వామి, ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ గంగి రెడ్డిగారి సత్యనారాయణరెడ్డి, కమిటీ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, మండ్ల వెంకటేశ్వర్లు, తల్లోజి పద్మ, అంబటి లక్ష్మీదేవి, ఆర్,శ్యామల, రమణయ్యశెట్టి, బొల్లవరం



సువర్ణమ్మ,కె.రవికుమార్, జెడ్పీటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, పల్లె సత్యనారాయణరెడ్డి, గౌరు అంబిరెడ్డి, బొగ్గుల దామోదరరెడ్డి, రాయపు వెంకటరామిరెడ్డి, బొబ్బిటి నాగేశ్వరరెడ్డి, పుల్యాల శివరామిరెడ్డి, పుల్యాల శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డిగారి లక్ష్మిరెడ్డి, భాస్కరెడ్డి, రాయపు రామచంద్రారెడ్డి, ఈఓ రామలింగేశ్వరెడ్డి, బన్నూరు రాజశేఖరెడ్డి, పుల్యాల రాజవేఖరెడ్డి, రాయపు గోవిందరెడ్డి, గంగిరెడ్డిగారి రమాదేవి, పుల్యాల రామచంద్రారెడ్డి, యం.జయ భారతరెడ్డి, ఆధ్యాత్మిక వేత్త బొగ్గుల శివారెడ్డి, శ్రీ శివానందభారతీ స్వామిజీ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలు అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

స్వచ్ఛంద సంస్థల అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెడ్‌క్రాస్ సొసైటి అవరణలో ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటివారి సహకారంతో జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం పథకం కింద గుర్తించి విభిన్న ప్రతిభావంతులకు వీల్‌చైర్స్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పంపిణి చేశారు. మంత్రి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంటాయి. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్లడ్ ప్రివెంటివ్ చేపించుకున్నట్లయితే మనిషి కనబడని వ్యాధులు ఏమైనా ఉంటే బయటపడతాయని వెంటనే వైద్యం తీసుకుంటే సంబంధిత వ్యాదుల నుండి తప్పించుకోవచ్చన్నారు. పైకి ఆరోగ్యంగా కనబడుతూ




కూడ అకస్మాత్తుగా మరణానికి గురైన యువత కూడ ఉన్నారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి వారు క్షేత్రస్థాయిలో వైద్యసేవలకు సంబంధించిన కార్య క్రమాలు చేపట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నారు వారికి కృతజ్ఞతలు అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి 2004లో స్థాపించారు. ఇప్పటికే ఐ బ్యాంకుకు సంబంధించిన కళ్ళను అందజేయడంలో కర్నూలు దేశంలోనే రెండవస్థానంలో నిలిచినందుకు చాల సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో స్వచ్ఛంద సంస్థల వారు మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసినప్పుడు ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈరోజు ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి వారు క్షేత్రస్థాయిలో విభిన్న ప్రతిభావంతులను గుర్తించి జిల్లాలో 38 మంది ప్రతిభావంతులకు వీల్‌చైర్స్‌ను అందించడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి వైస్ చైర్మన్ డా.మహేంద్రకుమార్, రెడ్‌క్రాస్ సొసైటి సెక్రెటరీ వెంకట కృష్ణ, కార్యవర్గ సభ్యులు డా. కెవి సుబ్బారెడ్డి, డా.విజయ్‌కుమార్‌రెడ్డి, దొనపాటి ఎల్లారెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు విభిన్న ప్రతిభావంతులు తదితరులు పాల్గొన్నారు.